


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# వరంగల్ లో 40 అడుగుల మట్టి గణనాథుడు

●11 మంది ఒరిస్సా శిల్పులతో 20 లక్షల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న మహాగణపతి...

●11 మంది ఒరిస్సా శిల్పులతో 20 లక్షలవ్యయం తో రూపుదిద్దుకుంటున్న మట్టి గణనాథుడు...
●పర్యావరణ పరిరక్షణ కోసమే భారీ గణనాథుడి విగ్రహం ఏర్పాటు...
● భద్రకాళి హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు ఆకుతోట సంజు....
●వరంగల్ ఎల్లమ్మ బాజార్లో మీడియా సమావేశం



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**రెండవ రాజధానిగా పిలవబడే వరంగల్‌లో మొట్టమొదటిసారిగా 40 అడుగుల మట్టి గణపతిని భద్రకాళి హిందూ ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు ఆకుతోట సంజు ప్రతిష్ఠించనున్నారు. మంగళవారం వరంగల్ ఎల్లమ్మ బాజార్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు ఆకుతోట సంజు మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో

2

## యువత మత్తు పదార్థాలు,ర్యాగింగ్ కు దూరంగా వుండాలి



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**తరంగాలు /హనుమకొండ క్రైమ్:** యువత మత్తు పదార్థాలతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు దరిచేరి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, ర్యాగింగ్కు పాల్పడం ద్వారా కలిగే నష్టాలపై విద్యార్థులకు కాజీపేట్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక నిట్ కళాశాలలో తో పాటు కిట్స్ కళాశాల విధ్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని,కేవలం క్షణికానందం కోసం మత్తు

## పోలీసు దర్యాప్తులో జాగిలాల పాత్ర కీలకం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ జాగిలానికి ఘన సత్కారం

2

## తుది దశకు చేరుకున్న నయీమ్ నగర్ పెద్దమోరి నిర్మాణం

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** :తుది దశ పనులకు చేరుకున్న నయిం నగర్ (పెద్దమోరి) నిర్మాణ పనులను పరిశీలించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ తానాజీ వాకడే

2



## 100 అడుగుల జాతీయ జెండాకు అవమానం




**తరంగాలు న్యూస్ తొర్రూర్:**పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జడ్పీ ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి నిర్వహణ కమిటీ పేరుతో లక్షల్లో నిధులు సేకరించి, 100 ఫీట్ల జాతీయ జెండాను ఏర్పరిచి, జెండా చినిగినా కూడా పట్టించుకోకపోవడంతో చర్చనీయాంశంగా మారింది. లక్షల్లో వసూలు చేసి లక్షణంగా గాలికి వదిలేయడంతో, జాతీయ జెండా అవమానానికి గురికాక తప్పలేదని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. స్వాతంత్ర

3

## విద్యార్థులే వర్కర్లు

●విద్యార్థులతో చీపిర్లు,బూజు కర్రలతో పని చేపిస్తున్న వైనం
●స్కావెంజర్లు లేకనే పిల్లలతో చేయిస్తూన్నాం....అంటున్న ఉపాధ్యాయులు
●స్కావెంజర్లు లేకపోతే మా పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తారా.....ఇదెక్కడి న్యాయం...ఆవేదన చెందుతున్న తల్లిదండ్రులు
●జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటన పురాతన కాకుండా చూడాలని వేడుకొలు....






**తరంగాలు/ తొర్రూర్:**ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ బడులు బాగుపడడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని చెబుతున్నారు. అయితే

2

# పోలీసు దర్యాప్తులో జాగిలాల పాత్ర కీలకం



(మొదటి తరువాయి)

తరంగాలు ప్రతినిధి /వరంగల్:పోలీసు శాఖలో నమోదయ్యే వివిధ కేసుల దర్యాప్తుల్లో జాగిలాల పాత్ర కీలకం అని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు.మంగళవారం సుదీర్ఘ కాలంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ విభాగానికి సేవలందించిన పోలీస్ జాగిలానికి అధికారులు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఎర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిధిగా పాల్గోని ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ జాగిలం బిట్టును ఘనంగా సత్కరించారు. 2013 డిసెంబర్ 26వ తేదిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ జాగిలాల విభాగంలో చేరి బిట్టుపేరుతో స్నిఫర్ డాగ్‌గా సుమారు పదకొండు సంవత్సరాలు పాటు పోలీస్ శాఖకు సేవలందించింది. ప్రధానం ఈ జాగిలం ప్రధాన మంత్రులు, రాష్ట్ర ముఖ్య మంత్రులతో పాటు ఇతర వి.ఐ.పిలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పర్యటించే సందర్భాల్లో పేలుడు గుర్తించడంలో కీలకంగా నిలిచింది. ఉద్యోగ వీరమణ పొందిన పోలీస్ జాగిలం బిట్టుకు హ్యాంగ్‌లర్‌గా కానిస్టేబుల్ ప్రభాకర్ వ్యవహరించేవాడు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో జాగిలం విభాగం చాలా కీలకమని, నేరస్తులను పట్టుకోవడంతో పాటు, ప్రేలుడు పదార్థాలతో పాటు ప్రస్తుతం నూతనంగా మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీస్ జాగిలాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సంజీవ్,సురేష్‌కుమార్, ఏసీపీ అనంతయ్య,ఆర్. ఐలు శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, శ్రీధర్, చంద్రశేకర్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ఆనంద్‌తో పాటు ఇతర డాగ్ స్క్వాడ్ విభాగం సిబ్బంది పాల్గోన్నా

# వరంగల్‌లో 40 అడుగుల మట్టి గణనాథుడు

(మొదటి తరువాయి)

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్ ఎల్లమ్మ బజార్లో పర్యావరణాన్ని కాపాడే విధంగా పూర్తిగా మట్టితో 40 అడుగుల గణపతినీ ప్రతిష్టించనున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఖైరతాబాద్ తర్వాత వరంగల్లో 40 అడుగుల గణపతిని ప్రతిష్టించడం ఇదే తొలిసారి అని,సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో ఒరిస్సా శిల్పి జయదేవ్ తో పాటు మరొక 10 మంది శిల్పులతో నెల రోజులపాటు గణపతి విగ్రహం రూపుదిద్దుకోబోతుందని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కోసం ఈ భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని సంజు తెలిపారు.తొమ్మిది రోజుల పూజల అనంతరం గణపతిని ప్రతిష్టించిన చోటే నిమజ్జనం చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రకాళి ఆలయ చైర్మన్ శేషు, డాక్టర్ కాలేశ్వరం సుమన్ శర్మ, మడిపల్లి కృష్ణ, పిట్ట నరసింగారావు, అయ్యప్ప శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.



# స్కావెంజర్లు లేకపోతే మా పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తారా

(మొదటి తరువాయి)



క్షేత్రస్థాయిలో సర్కారు బడులు మాత్రం సమస్యలవలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అసంపూర్తి ఉద్యోగుల బదిలీలు,సిబ్బంది కొరతతో విద్యా ర్థులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. పంద్రాగస్టు వస్తుందని పాఠశాల విద్యార్థులతో స్కూలు శుభ్రపరిచే క్రమంలో చీపిర్లు,బూజు కర్రలతో పనులు చేయిస్తున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో సంఘటన చోటుచేసుకుంది. రెండు రోజుల్లో పంద్ర ఆగస్టు ఉందని ఆ పాఠశాలలోని ఉపాధ్యాయులు శిశు తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న చిన్నపిల్లలతో…స్కూలు శుభ్రం చేయిస్తూ ఉడిపిస్తూ.. కుర్చీలు బల్లాలపై నిల్చోబెట్టి బూజు దులిపిస్తూ వెట్టి చాకిరి చేపిస్తున్నారు.విద్యార్థులకు బుద్ధులు చెప్పవలసిన ఉపాధ్యాయులు ఇలా చిన్నపిల్లలతో పనులు చేయిస్తూ ఉంటే చూసే తల్లిదండ్రులకు ఎంతగానో బాధ కలిగిస్తుం.అదేమిటని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే మా స్కూల్లో అటెండర్లు లేరు పంద్ర ఆగస్టు కోసమని పిల్లలకి పనులు చెప్పడం ఇదేం పెద్ద విషయం కాదని దబాయిస్తుండడం గమనార్హం. ప్రభుత్వ బడులలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటే ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులతో పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని అనేకమార్లు పై అధికారులకు విన్నవించుకున్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎందుకు దాటవేస్తున్నారో తెలియదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక తొర్రూరు మండల కేంద్రంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో అనేకసార్లు ఇలాంటి సంఘటనల గురించి అనేక పత్రికల్లో ప్రచురించిన కూడా పదేపదే పిల్లలచే పనులు చేయిస్తూనే ఉన్నారు. ఇలాంటి పనులు చేయించడం వలన భవిష్యత్తులో కార్మికులుగా మారి వాళ్ళ భవిష్యత్తు అంధకారంలోకి పోతుందనే భయం తల్లిదండ్రులకు పట్టుకుంది. ఇకనైనా స్థానిక అధికారులు, జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునావురావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# తుది దశకు చేరుకున్న నయీమ్ నగర్ పెద్దమోరి నిర్మాణం

(మొదటి తరువాయి) జరుగుతున్న పనులను మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. నిర్ణత సమయానికి అందేలా పనులను వేగవంతం చేయాలనీ సూచించారు. ఇటు బ్రిడ్జి నిర్మాణ పనులు,సైడ్ కాలువ పనులు బ్రిడ్జి కి ఇరువైపులా సుందరికరణ పనులు సమపాలుగా చేయాలనీ తెలిపారు.నిర్మాణ దశలో ప్రజలకు పాదాచార మార్గాన్ని కూడా అందుబాటులో ఉంచాలని,తాత్కాలిక ప్రజా రవాణాలో ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబూ బకర్,విజశ్రీ సయ్యద్ రాజాలి,ఎస్ ఈ స్మార్ట్ సిటీ ప్రవీణ్ చంద్ర, జిడబ్లు ఎం సి, ఈ ఈ రాజయ్య,ఇరిగేషన్ డి ఈ ఈ హర్ష వర్ధన్, జి డబ్లు ఎం సి,సి హెచ్ ఓ రమేష్,పిఎంసి స్మార్ట్ సిటీ టీం,నేషనల్ హైవే ఎ ఇ చేతన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలు,ర్యాగింగ్ కు దూరంగా వుండాలి

(మొదటి తరువాయి) పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండిమత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత



గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ ం జా ం ు ు నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. ర్యాగింగ్ పై కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్యం స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుం డా సీనియర్లు జూనియర్లకు గైడ్‌లా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాల న్నారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, కాజీపేట ఎసిపి తిరుమల్ ,నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, నిట్ కళాశాల డైరక్టర్ బిద్యదర్ సుబుద్ది కాజీపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ,నార్కోటిక్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్ పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండాకు అవమానం

(మొదటి తరువాయి) దినోత్సవం సంతరించుకున్న సమయంలో ఇలాంటి పరిస్థితులు జాతీయ జెండాకు రావడం దౌర్భాగ్యం.ఆనాడు జెండా నిర్వహణ కమిటీ కి బాధ్యత వహించిన వ్యక్తులు, జెండా వైపు తొంగి చూడకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి అండదండలతో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా, ఇష్టారాజ్యంగా 100 అడుగుల జాతీయ జెండాను నిర్మించి, “పేరు పెద్ద ఊరు దిబ్బగా”మార్చడం గమనార్హం. జెండాను బాధ్యతగా నిర్మించి, పర్యవేక్షణ మరిచిన నిర్వహణ కమిటీ పై, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు . జెండా నిర్మాణ పేరుతో లక్షల్లో నిధులు సమీకరించి, ఆచరణలో హాలసత్వం వహించడం, విశేషం. ప్రభుత్వ స్కూల్లో జాతీయ జెండాను నిర్మించి పర్యవేక్షణ విస్మరించిన వారే హైకోర్టు ఆశ్రయించి ప్రభుత్వ ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారింది. బాధ్యత మరిచిన వ్యక్తులే, “ఉట్టికేగలేనమ్మ ఆకాశానికి ఎగురుతానన్న చందంగా”వీళ్ళ తీరు ఉండడం విశేషం. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, విచారణ చేపట్టి, 100 అడుగుల జెండా నిర్మాణానికి, సంబంధించి వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి, జాతీయ జెండాను, అవమానానికి గురిచేసిన కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన




-ప్రత్యేక అధికారి ఎంపీడీవో జయశ్రీ...

తరంగాలు / భూపాలపల్లి జిల్లా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జుకల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్,పోటీల విజేతలకు జూకల్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని, చిట్యాల ఎంపీడీవో జయశ్రీ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఫిల్డ్ అసిస్టెంట్ చిరంజీవి, కారోబార్ భద్రయ్య,ఉపాధ్యాయలు రాధిక రాణి. మమత. ఉమాదేవి,రంజిత్ కుమార్,స్వరూప,ఎండీ రఫీ రూపశ్రీ, రవీందర్, శ్రీనివాస్, యోగనంద చారీ, రామకృష్ణ ప్రసాద్

## మీ కుటుంబ భవిష్యత్తు కోసం

## మద్యం సేవించి వాహనం నడపొద్దు



వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ

తరంగాలు /వరంగల్ క్రైమ్ :వాహనదారులు ఎవరు తమ కుటుంబ భవిష్యత్తు బాగుండాలంటే మద్యం సేవించి వాహనాలు నడపొద్దని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి వాహనదారులకు సూచించారు. ట్రైసిటి పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ట్రాఫిక్ మరియు లా అండ్ అర్డర్ పోలీసులకు పట్టుబడిన వాహనదారులకు వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎసిపి ముఖ్య అతిధిగా హజరై వాహనదారులు, వారితో వచ్చిన వారి కుటుంబ సభ్యులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మద్యం సేవించి రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో అధికంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వున్నారు. వీరి మరణంతో ఈ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని. వాహన దారుడు మద్యం సేవించి వాహనం నడటం ద్వారా రోడ్లపై వేళ్ళే పాదచారులు కూడా రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అవయవాలు కోల్పోపోడంతో పాటు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురౌవుతున్నారని. ఈ సంవత్సరంలో ట్రై సిటి పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి మొత్తం 5410 కేసులు నమోదు కావడంతో పాటు 60 మంది వాహనదారులకు ఒకటి లేదా రెండు రోజుల పాటు జైలు శిక్షలు విధించడం జరిగిందని అలాగే మరో 5095 మంది వాహనదారులు జరిమానాలు చెల్లించారని ట్రాఫిక్ తెలియజేసారు. ఇక పై వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడపడాన్ని కుటుంబ సభ్యులే వ్యతిరేకించాలని ట్రాఫిక్ ఎసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ బుచ్చి రెడ్డి ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

## కాజీపేట్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన సిపి



తరంగాలు /హన్మకొండ క్రైమ్: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కాజీపేట్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశమయి కాజీపేట డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలతో పాటు, పెండింగ్ కేసులపై పోలీస్ కమిషనర్ అధికారులతో ముచ్చటించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ తిరుమల్ తో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో పద్మశాలీలు భాగస్వామ్యం కావాలి

18న సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

- రాష్ట్ర వ్యాప్తంగా 99, జనగామ జిల్లాలో 8 పోలింగ్ కేంద్రాలు
- పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాలరాజు



తరంగాలు /జఫర్గడ్: తొలిసారిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబోతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల్లో పద్మశాలీలంతా భాగస్వామ్యం కావాలని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వేముల బాలరాజు కోరారు ఎన్నికల వాల్ డోల్ పోస్టర్ల ఆవిష్కరణ మంగళవారం జఫర్గడ్ లో జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు శ్రీనివాస్ అకాల మరణంతో ఎన్నిక అని వార్యమైందన్నారు. ఈనెల 18వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తున్నామన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసే విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 99 కేంద్రాలు, జనగామ జిల్లాలో జనగామ,పాలకుర్తి ,జఫర్గడ్ ,తదితర ప్రాంతాల్లో 8 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు, రాష్ట్రంలో మొత్తం 48,380 మంది, జిల్లాలో 3,000 మంది పద్మశాలీలు ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. వీరంతా బాధ్యతగా ఈనెల 18వ తేదీ ఆదివారం ఆయా కేంద్రాల్లో ఉదయం ఏడు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి వల్లకాటి రాజకుమార్, బూర మల్లేశం అనే ఇద్దరు పోటీలో ఉన్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం పద్మశాలీలు సంఘటితం కావాలన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రతినిధులు దోర్నాల వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మామిడాల సోమనారాయణ, టౌన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఈరబత్తిని అంజయ్య, బైరి రవి, ఉపేందర్, కందకట్ల శివప్రసాద్, పాము నరసింహారాములు, బైరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే మా బాధ్యత

### ఎసిపి హన్మకొండ దేవేందర్ రెడ్డి

### -హనుమాన్ నగర్ లో కార్డన్ అండ్ సెర్చ్.,..





తరంగలు/హన్మకొండ క్రైమ్: కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హనుమాన్ నగర్ నందు స్థానిక ఎసిపి. హన్మకొండ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐ పి ఎస్ఆదేశాల మేరకు, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి. షేక్ సలీమా .ఐపియస్.సూచనల మేరకు హన్మకొండ, సుబేదారి, మరియు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లకు చెందిన సుమారు 40 మంది సిబ్బంది, 20మంది అర్మడ్ రిజర్వుడ్ సిబ్బంది తో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని సుమారు 20 వాహనాలను సరైన పత్రాలు లేని కారణంగా స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎసిపి హన్మకొండ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతధికారుల సూచనల మేరకు ప్రజల రాక్షన కోసం ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది అన్నాసారు.ఏదైనా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు అవి దొంగలించబడినవి కాని లేదా ఏదైనా నేరం చేయాలనే ఉద్దేశ్యం తో అవి నెంబర్ ప్లేట్ తొలగిస్తున్నారు. ఆ విధంగా వచ్చే వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని .ఎసిపి హన్మకొండ సూచించారు. ఈ కార్యక్రమం లో సుబేదారీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి , హన్మకొండ ఇన్స్పెక్టర్ సతీష్.కాకతీయ యూనివర్సిటీ పోలీస్ ఇన్స్పెక్టర్ సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం హనుమాన్ నగర్ కాలనీ లో పెట్టి ప్రజలను చైతన్య పరిచ్చినందుకు గాను ఏసీపీ కి హన్మకొండ దేవేందర్ రెడ్డి కి స్థానిక ప్రజలు ధన్యవాదములు తెలిపినారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఫర్నీచర్ బహూకరుణ



**తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం** :మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 10000రూపాయలు విలువ చేసే ఫర్నీచర్ సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి చేతుల మీదుగా, కళాశాల అకాడమిక్ ఇంచార్జీ అయిన,డాక్టర్ అమ్మిన. శ్రీనివాసరాజు కు అందచేసినారు,
అనంతరం తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కు ఉపయోగపడే విద్యార్థులకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఫర్నీచర్ ఇచ్చినందుకు వారిని అభినందించారు, ముందు, ముందు కళాశాల అభివృద్ధి కి సిపిఎం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారుఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు, మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను, మండల నాయకులు కట్ల నర్సింహ చారి,వీరవేణి, మాణిక్యం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ వితరణ




**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్** :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరులో 8వ తరగతి విద్యార్థులలో ఎన్ఎంఎంఎస్ ప్రిపేర్ అవుతున్న 15 మంది విద్యార్థులకు పాఠశాల గోల్డెన్ జూబ్లీ కమిటీ సభ్యులు ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. కూనూరు ఉన్నత పాఠశాల ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ కమిటీగా ఏర్పడి ,ఇకనుండి పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులను సేకరించి ఆ నిధి నుండి విద్యార్థులకు,పాఠశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎన్ఎంఎంఎస్ లో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. స్టడీ మెటీరియల్ అందజేసిన గోల్డెన్ జూబ్లీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బాల్య మిత్రుడికి అండగా నిలిచిన దోస్తులు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** తమతోపాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చెందడంతో అతడి కుటుంబానికి రూ 35 వేల ఆర్థిక సాయం చేసి తమ మంచి మనసును చాటుకున్నారు. మిత్రులు. జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో జెడ్పి ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు( 1985-1989) వరకు కలిసి చదువుకున్న వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కలువల సత్తయ్య(51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న బాల్యమిత్రులు మంగళవారం మృతి చెందిన చిన్ననాటి మిత్రుడు కలువల సత్తయ్య ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడు దొడ్ల జ్యోతి,మొట్టక ఎల్లయ్య,బాబా ఫక్రుద్దీన్,మామిడాల పూర్ణం చందర్, దామెర మల్లయ్య,మునిగాల వేణుమాధవ్,సిద్ధం లింగయ్య,మెరుగు సమ్మయ్య, బైరి ఉపేందర్ రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# సులభ గణిత పుస్తకాల పంపిణీ


గణిత ఉపాధ్యాయుడు మురళీధర్

**చెన్నారావుపేట తరంగాలు:** ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6,7 తరగతులకు చెందిన 60 మంది విద్యార్థులకు ములుగు జిల్లా పత్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ తాను స్వయంగా రచించి, రూపొందించిన ఎన్రిచ్మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అను గణిత పుస్తకాన్ని ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ చేతల మీదుగా అందించారు. ఆరు,ఏడు తరగతులకు సులభ రీతిలో గణిత సమస్యలు అర్థమయ్యేలా, వివిధ గణిత ప్రక్రియల పైన సమస్యలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ గణితమంటే పిల్లలు భయాన్ని పోగొట్టుకోవాలని, ఇష్టాన్ని పెంచుకోవాలని, మురళీధర్ గారు ఇచ్చిన పుస్తకాన్ని ఉపయోగించు కుని గణిత సమస్యలను సులువుగా సాధించాలన్నారు. గణిత రంగంలో భారతీయులు చేసిన కృషి నేటికీ ప్రపంచమంతా అంగీకరించి గుర్తిస్తున్నారని,ప్రస్తుతం అరబిక్ అంకెలుగా గుర్తింపు పొందిన 1,2,3 పద్ధతి అంకెలు భారతదేశం రూపొందించినవే అన్నారు. సున్నాను మొట్ట మొదటిగా లెక్కలలో వాడింది భారతీయులేనని,బ్రహ్మగుప్తుని తర్వాత 500 సంవత్సరాలకు భాస్కరాచార్యుడు, లీలావతి వంటి వారు గణితంలో విప్లవాత్మ కమయిన మార్పులు తెచ్చారని, శ్రీనివాస రామానుజన్ శకుంతల దేవి వంటి వారు గణితానికి నిరుపమాన సేవలు అందించారన్నారు. వీరు సూచించిన సిద్ధాంతాలు లేకుంటే ప్రపంచంలో ఈనాడు ఆధునిక గణితం అభివృద్ధి వీలయ్యేది కాదన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గణితం పట్ల ఇష్టం పెంచుకొని, వివిధ గణిత పోటీలలో తమ ప్రతిభను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్,సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్,మొగిలి,జి.సుందర్,కె.మాధవి, సిహెచ్ మాధవి,రమాదేవి,వర్ధెల్లి సతీష్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

# కడియం ను కలిసిన కోణాయిచలం గ్రామస్తులు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని తన నివాసంలో కలిసి కొనయచలం తిడుగు అకేరు వాగు చెక్ డ్యామ్ గురించి అడగడం జరిగింది.అందుకు గాను సానుకూలంగా స్పందించి ఈఈ కాల్ చేసి కొనయచలం తిడుగు గ్రామానికి చెక్ డ్యామ్ ఎస్టిమేషన్ కాపీ నాకు వారం రోజుల్లో కావాలని అదేశించారు.అందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొనయచలం మాజీ సర్పంచ్ జఫర్గడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొంటి రెడ్డి సంపత్ రెడ్డి,గోపరాజుల సంపత్,సొంటిరెడ్డి ,మాధవరెడ్డి,రాగి ఎల్లారెడ్డి,గోపరాజుల సత్యనారాయణ,అప్పిడి కృష్ణారెడ్డి రడపాక ఇంద్రయ్య,రడపాక కరుణాకర్,రడపాక ప్రణయ్,రడపాక యాదగిరి,రడపాక ఎల్లయ్య,శ్రీరాముల నవీన్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా జఫర్గడ్ మండల కునూర్ గ్రామంలో చోటు చేసుకుంది.జఫర్గడ్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కొలిపాక సదయ్య 42 సంవత్సరాలు అదే గ్రామంలో వాళ్ల కుల వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఏం చేయాలో తెలియకమదనపడేవాడు.సోమవారం రోజున రాత్రి 10 గంటల సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడు. తనకు భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు.

# మున్నూరు కాపుల బలోపేటమే లక్ష్యం

**- ఈనెల 19, 20, 21, తేదీలలో మున్నూరు కాపు గ్రామ కమిటీల నియామకం..**

**-మండల అధ్యక్షుడు కుల్ల యాకాంతం...**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**వర్ధన్నపేట మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో మున్నూరు కాపు గ్రామ కమిటీలను ఈనెల 19,20,21 తేదీల్లో చేపట్టనున్నట్టు మున్నూరు కాపు సంఘం సభ్యులు మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కుల్ల యాకాంతం తెలిపారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కుల్ల యాకాంతం మాట్లాడుతూ మున్నూరు కాపుల బలోపేతం చేయడానికి మరియు కాపుల్లో ఐక్యతను తీసుకొని రావడానికి ఈ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు నుండి అత్యధికంగా పోటీలో ఉండే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ కమిటీలను ఏర్పాటు చేసిన అనంతరం కార్యాచరణ ప్రకటిస్తాం అని తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఐనవోలు ఎస్సై శ్రీనివాస్...**

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**ఐనవోలు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తుండగా రెవెన్యూ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు ఐనవోలు ఎస్సై పి. శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడుల్లో ఒక హిటాచి, ఒక టిప్పర్, 50 టిప్పర్ల మొరాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. శ్రీనివాస్ వెల్లడించారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫామ్ ఆయిల్ రైతులు

# ఆందోళన చెందవద్దు

●ఇతర జిల్లాల ఫామ్ ఆయిల్ గెలాల రవాణా ఖర్చులు ప్రవేట్ కంపెనీలే భరిస్తాయి.
●నూతనంగా వస్తున్న పామ్ ఆయిల్ గెలల ను అశ్వారావుపేట పామ్ ఆయిల్ మిల్ లో స్పెషల్ క్రసింగ్ చర్యలు
●ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ** :ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లావనపర్తి,గద్వాల్,నాగర్ కర్నూలు ప్రాంతాల్లో ఆయిల్ ఫాంమ్ సాగు కొన్ని ప్రవేట్ కంపెనీలు కాంట్రాక్ట్ తీసుకున్నాయని,అందువల్ల రైతులను నుండి సేకరించిన కొత్తగా వచ్చిన ఆయిల్ పాం గెలాలను రవాణా ఖర్చులు సంబంధిత ప్రవేట్ కంపినిలు భరిస్తున్నాయని స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో ఫామ్ ఆయిల్ సాగు రైతులకు ఎటువంటి నష్టం రానివ్వమని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.పలు పత్రికలలో నూనె దిగుబడి,రవాణా పలు విషయాలలో అనుమానాలు తలెత్తే విధంగా వచ్చిన కథనాల పై తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో ఇప్పటికే దశాబ్దాలుగా అనుభవం ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అవగాహన ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని నాగర్ కర్నూలు, గద్వాల్,వనపర్తి ప్రాంతాల్లో నూతనంగా ఆయిల్ పామ్ గెలలు వస్తున్నాయని వీటిని అశ్వారావుపేట పేట లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్ కు తరలించి స్పెషల్ క్రసింగ్ చేపిస్తున్నామని ఇందు వల్ల ఆయిల్ రికవరీ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఎటువంటి నష్టం రాదని తెలిపారు.రవాణాకు అయ్యే భారం కూడా రైతు పై పడకుండా సంబంధిత ప్రయివేటు కంపెనీలే భరించేలా చర్యలు తీసుకున్నామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇతర జిల్లాలోని ఆయిల్ పామ్ గెలలను ప్రాసెసింగ్ చేయడానికి ప్రస్తుతం రాష్ట్రంలో అశ్వారావుపేట,అప్పారావు పేట మిల్ లే అందుబాటులో ఉన్నాయని అందుకే అశ్వారావుపేట కు తరలిస్తున్నామని. పేర్కొన్నారు.ఈ విషయం లో రైతులు ఎటువంటి అనుమానాలు..అపోహలకు పోవద్దని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అపార అనుభవం ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ జిల్లాకే చెందిన వారు కావడం కూడా గుర్తించాలన్నారు.రైతు ను రాజు ను చేసేందుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు ఇంకో రైతు ను నష్టం చేయడానికి కాదని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.పత్రికలలో వస్తున్నట్లు ఏదో ప్రయివేటు కంపెనీల కు లాభం చేకూర్చే ఉద్దేశ్యం మా ప్రభుత్వం కు లేదన్నారు..స్వయంగా రైతు బిడ్డ నైన తాను,తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితి లో ఆయిల్ పామ్ రైతాంగానికి నష్టం రానివ్వదని భరోసా ఇచ్చారు.

# విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి



**తరంగాలు ప్రతినిధి /వరంగల్** :దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే వుందని, రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి,సమాజ అభ్యున్నతికై తోడ్పడాలని కోరారు. ధన ప్రవాహంలో కొట్టుమిట్టాడుతున్న రాజకీయాలను, ప్రక్షాళన చేయాల్సిన అవసరం వుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఏఐఎస్ఎఫ్ పోరాడిందని,స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. అనేకమంది ముఖ్యమంత్రుల ను, ప్రధానమంత్రులను అందించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రైవేటు విద్య, అధిక ఫీజలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్,హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్,భాషబోయిన సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్,కుక్కల కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ,జిల్లా కౌన్సిల్ సభ్యులు వినయ్,అజహరోద్దీన్, కరీష్మా, కుషల్,సంతోషింహని తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ

**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ** :అనురాగ్ హేల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని మల్లికాంబ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని అన్నారు.వీరికి అందరికి ఉన్న హక్కులు ఉంటాయని వారిని హేళన చేసిన ఇబ్బంది పెట్టినా చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. వీరికి ప్రేమ ఆపాయతలు పంచితే అందరిలో కలిసి పోయి అ బి వృ ద్ధి చెందుతారని,వీరికి ఓపికతో నేర్పించాలని, ప్రతి ఒక్కరూ తోచిన మేర సహాయసహకారాలు అందించాలని కోరారు. పిల్లలు కొత్త బట్టలు చూచి



కేరింతలు కొడుతూ ఆనంద పడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, మల్లికాంబ నిర్వహకులు బండా రామలీల, కళ్యాణ్, టీచర్స్, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 19సెల్ ఫోన్లు అప్పగింత



**తరంగాలు ప్రతినిధి /వరంగల్** :ఎజె మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిద వ్యక్తులు పోగొట్టుకున్న (19) సెల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సి సి ఎస్. ఆఫీసర్,పోలీస్ స్టేషన్ టెక్ టీం మొబైల్ ఫోన్స్ లను కనుగొని, కమిషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్ ఆదేశాల మేరకు పోగొట్టుకున్న వ్యక్తులకు వారి సెల్ ఫోన్ లను బి.నంది రామ్ ఎసిపి ఆధ్వర్యంలో ఎజె మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న 19 మంది బాధితులకు ఫోన్లు అప్పగించారు. ఈ సందర్భంగా టెక్ టీం విదులు నిర్వహిస్తున్న సిబ్బందిని మరియు .సి సి ఎస్. ఆఫీసర్ లను .ఎ సి పి. మరియు ఇన్స్పెక్టర్ అభినందించడం జరిగినది.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన

# 1988-89 పదవ తరగతి మిత్ర బృందం



**తరంగాలు ప్రతినిధి /వరంగల్** వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన కలువల సత్తయ్య 51సం.లు. అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా తనతోపాటు జఫర్గడ్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో కలిసి చదువుకున్న వారి మిత్రులు ఆర్థికంగా కుటుంబానికి చేయూతను అందించడం జరిగింది. ఈ సందర్భంగా 50,000 నగదుగా అందించిన మిత్రులు, ముక్తకంఠంతో వారి బ్యాచ్ లో ఉన్న మిత్రులందరు వారి పదవ తరగతి పూర్తి అయి సుమారు 35 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికే కలిసికట్టుగా ఉంటూ తోటి మిత్రుల యొక్క సుఖసంతోషాలలో భాగస్తులు అవుతున్నందుకు ఆనందంగా ఉందని, వారి మిత్ర బృందం నుండి స్వర్గస్తులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం




**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట.**దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని వర్ధన్నపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు అన్నారు. 4 తెలంగాణ ఎన్ సి సి వరంగల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ సజల్ కుండు ఆదేశాలమేరకు ఎన్ సి సి ఆఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పాత మున్సిపాలిటీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమణారావు మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని అన్నారు. వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించ ని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై ఎగు రవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. యాత్ర సందర్భముగా పలువురు ఉపాధ్యాయులు జండా ప్రాముఖ్యతను, స్వతంత్ర సమరయోధుల బలిదానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.